# అప్పటికీ - ఇప్పటికీ

పిల్లలకు చద్దెన్నాలు పెట్టడం 'ఫాషన్' కాదనుకునే తల్లులున్న రోజులివి. వెనకటి రోజుల్లో మహాతల్లులు చూసీచూడకుండా పిల్లలకు చద్ది న్నాలు కలిపిపెడుతూ, ఒకటీ అరా ఆవకాయ, గోంగూర, ఉల్లిపాయ పచ్చడి ముద్దలు నోట్లో వేసుకునేవారు. పరమ పతివ్రతలైనా చద్దన్నాలు తినకుండా వుండలేకపోయేవారు. వెనక చుట్టాలింటికి ఏ వూరైనా వెళితే చద్దెన్నం తింటావా, కాఫీ తాగుతావా అని అడిగేవారు. ఇప్పుడా క్వెశ్చన్ అడిగేవారు లేరు. బాత్రూములొచ్చి మగాళ్ళు కూడా నేకెడ్ బాతులారంభి చాకా కాలవల్లో, చెరువుల్లో స్నానాలు అంతరించాయి. కాఫీ హోటళ్ళలో టిఫిన్ల ఆరగింపులారంభమయాక చద్దన్నాలవుటాఫ్ ఫ్యాషనయిపోయాయి. నన్నడిగితే మనప్రాచీన భోజన హిందూ సంస్కృతిలో చద్దెన్నాలకొకవిశిష్ట మైనస్థానం వుందంటాను. పాత అలవాట్లు కొన్ని అంతరించిపోతున్నాయి. ఖరీదైన అలవాట్లు వచ్చి సముష్టి కుటుంబ జీవితపు జీవన విధానం మీద దెబ్బ తీశాయి. హోటళ్ళు కిల్లీ దుకాణాలు వెలిశాక 'ఇంటి దొంగ' లెక్కు వయారు. మా ఊళ్ళో కుర్రాళ్ళు కొబ్బరికాయ లెత్తుకుపోయి కిల్లీకొట్లో యిచ్చి సోడాలు బీడీలు తాగేవారు. కొబ్బరికాయలమ్మి టీకొట్లో దూరె వాళ్ళి ప్పటికీ వున్నారు. వడ్లుపోసి అవీ ఇవీ కొనుక్కున్నట్లు కొబ్బరికాయ లిచ్చి కావలసినవి తీసుకోవడం ఇంకా వుంది. ఆడాళ్ళు కాపర్సుకరువైనప్పుడల్లా కొబ్బరికాయలతో స్మాల్ స్కేల్ బిజినెస్సులు పడిసేస్తారు. మని లేనంత మాత్రానా కోరికలు ఆగుతాయా?

కాలవలో స్నానంచేసి. ఆవకాయకు గేదెపెరుగుని జోడించి చద్దెన్నం, కొట్టేస్తే ఆపత్తులో ప్రపంచం మరోలా కనిపిస్తుంది.చద్దెన్నం షిలాసఫీ అని వుంది.అందులోంచి వచ్చిన సామెత "చద్దెన్నం తిన్నమ్మ మొగుడాకలెరుగదని" ఆ మాటనిజమే-మనం గోంగూర పచ్చడి చిక్కనిమజ్జిగ వేసుకుని ఓ కంచం ఉదయసూర్యుని సప్తహయాలూ పరిగెత్తేవేళలాగిస్తే



"ఆకలి సమస్య" అనేది ప్రపంచమంతటా తీరిపోయినట్టే వుంటుంది. నాకు అప్పగింతలప్పుడు మావాళ్ళు "అమ్మాయి చద్దెన్నం తినకుండావుండ లేదు." "నాలుగావకాయ పెచ్చులు వెయ్యమొదినా" అంటూ మా మరిది కంటతడి పెట్టుకుని అప్పజెప్పింది. నేను కాపురాని కెళ్ళిపోయాక మా అమ్మ నా చద్దెన్నం తినే జర్మన్ సిలవర్ కంచంకేసి చూసి బావురుమని ఏడ్చేసిందిట. నేను చద్దెన్నం తినేశాక నాలుగు ఆవకాయ పెచ్చులు తీసు

కెళ్లి శుభ్రంగా కడిగి దాచుకొని తింటూ తొక్కుడు బిళ్ళ, గచ్చకాయలు చింతగింజలు ఆడుకునేదాన్ని. నాకు బొడ్లో ఎప్పుడూ ఓ కాగితంలో నిమ్మ కాయ పెచ్చులో మగాయ ముక్కలో వుండాల్సిందే- ఏవీ తోచకపోతే కొత్త చింతపండు ముద్ద దగ్గర పెట్టుకుని చప్పరించే దాన్ని. ఎండ బెట్టిన మాగాయ ముక్కలు చీకుతూ వుంటే - ఈ మొగుడెందుకు ఈ కాపర మెందుకు ఈ పిల్లలెందుకు ఇదంతా మాయ మిథ్య—ఈ మాగయ ముక్క ఒక్కటే నిజం. ఇదేకూడా స్వర్గందాకా వచ్చేది. నీ భర్తప్రాణాలు తప్ప మరేదైనా వరం కోరుకో అన్నప్పుడు సావిత్రి చద్దెన్నం తినాలనుంది అని అడక్క రాజ్యాలిమ్మని పోయిన సంపద లిమ్మని అడిగింది. తెలివి తక్కువ పతివ్రత. రావణాసురుడు కూడా పర్ణశాలకు వచ్చి సీతాదేవిని భిక్ష అడిగినప్పుడు అవిడ ఆవకాయ జాడీ అతనిచేతిలో పెట్టివుంటే అసలు సీతాపహరణం అనేది జరిగి వుండేదికాదు, సీతారామ లక్ష్మణులు పధ్నాలు గేళ్ళ అరణ్యవాసం చేసినపుడు ముగ్గురూ కలిసి ఆవకాయ నంజుకుని రోజూ చద్దెన్నం కొట్టేసి వుండేవారు. ఆ కారణంచేతే హా తా హా సీతా అని రాముడు ఏడ్చాడు— చద్దెన్నం ఎలా వస్తుంది సీతా అని వాపో యాడు.

నాకు చద్దెన్నంలో మాడిన పెచ్చు లిష్టం. మరీ బొగ్గులా మాడి పోకుండా దోరగా వేగిన పెచ్చుల్లో గోంగూర పచ్చడి మిళాయించి ఉల్లి పాయ కొరుక్కుంటే అబ్బ అడక్కండి. ధుమ వుంటుంది. తిండి విష యంలో తెలుగువాళ్ళ పేస్టుని అగౌరవపరచటాన్ని సహించలేను. చద్దె న్నాల ప్రస్తావన వచ్చినపుడు తరవాణి గురించి చెప్పకపోవటం చాలా పెద్ద అపరాధం. తరవాణికి, ఆవకాయకు వుండేటటువంటి సంబంధం జీవాత్మ పరమాత్మ సంబంధంలాటిది, ఒక గ్లాసుడు తరవాణి పుచ్చుకుంటే చల్లగానేకాక మత్తుగా, మజాగా ధుమాగా వుంటుంది. తరవాణీలో పడేసిన అన్నం కరుడు ముట్టుంటే పువ్వులా విడిపోయి లోపలికి వెళ్ళగానే సిస్టం అంతా కూలయిపోతుంది.

ఇప్పుడు తరవాణి కుండలు ఏ ఇంట్లోనూ కనపడటంలేదు. ఆంధ్ర

సంస్కృతికి అమూల్యమైన అలంకార మనదగిన తరవాణీ కుండలేని వంటిల్లు వంటిల్లేగాదు. కాని చద్దెన్నాల యుగం అంతరించటంతో తర వాణీ కుండల యుగం కూడా అంతరించిందనే చెప్పాలి.

చిరుచేదు పానీయాల కోసం ఎగబడే వారందరూ తెలుసుకొనవల సిన పరమ రహస్యం తరవాణీ కూడా కిక్కిస్తుందని. బీరులాగా తరవాణీ కూడా వేద కాలం నుంచీ వస్తున్న పుడ్ డ్రింకే.

తీయగా పుల్లగా కొండొకచో చిరుచేదుగా మత్తుగా చల్లగా వుండే తరవాణీని పునరుద్ధరించిన వాడు వడగాడ్పులకు ఆబాల గోపాలమూ తట్టు కుని నిలబడ కలుగుతారు.

ఒక ఇంట్లో తరవాణీ కుండ వుంటే అందు లోంచి కొంత బారో చేసి ఎన్ని కుండలయినా (ఒక దీపంతో మరో దీపాన్ని వెలిగించినట్లు) నేరకొల్పవచ్చును. జఠరాగ్నిని చలార్చటానికి తరవాణీలో అన్నంకంటె మించిన వస్తువు లేదు. దేవదానవులు అమృతం కోసం కొట్లాడుకున్నా రంటారు. బహుశా అది తరవాణీ తప్ప మరోటి కావడానికి వీల్లేదు. ఎన్నికల సంఘం వారు అభ్యర్థులకు కేటాయించిన గుర్తులలో 'తరవాణీ కుండ' కూడా వుంది. దాన్ని వారు కడవ అన్నారుకాని అది తరవాణీ కుండే - వాణిశ్రీకి తరవాణిశ్రీకి పడదు. తరవాణీ కొట్టేస్తే చిన్నప్పుడు స్కూల్లో నిద్దరొచ్చేది. తరనాణీలో వూరేసిన మాగాయటెంక చీకుతూ ఈ వ్యాసం చదవండి మీకే తెలుస్తుంది. నేనెప్పుడూ తల దగ్గర దిండు కింద ఒక కాగితం పొట్లంలో రెండు ఆవకాయ పెచ్చులా, మాగాయ ముక్కలూ, నిమ్మబద్దలూ, కొత్త చింతపండూ పెట్టుకుని నిద్దరోయేదాన్ని. మా అత్తారింట్లో నాయీ చిరుతిళ్ళ చూసి "దిగర్ల్ యీజ్ కేరీయంగ్" అని అంతా అనుకోవడం ప్రారంభించారు.

ఆపిల్‌పళ్ళు తిను, దానిమ్మపళ్ళు తిను, అర్టిపళ్ళు తిను, అనాస పళ్ళుతిను, నారింజపళ్ళుతిను, కమలాలుతిను, సీతాఫలాలు తిను, రామా

ఫలాలు తిను, ద్రాక్షపళ్ళు తిను, అలూబకరా పళ్ళు తిను, లీచీపళ్ళు తిను, కిస్మిస్‌పళ్ళు తిను, అంతేకాని - ఈ ఆవకాయ పెచ్చులూ, మాగాయ టెంకలూ తెచ్చుకుని మంచం మీద తలకింద పెట్టుకుతినడ ంమానేయ్ అని మావారు గొడవ చేశారు. మన సంస్కృతి గురించి ఏమీ తెలియ నందుకు మావారి అజ్ఞానాన్ని క్షమిస్తూ అప్పట్నుంచీ వారు చూస్తూండగా తింటం మానేశాను. కాని నోరు మాగాయటెంక వాసనేస్తూండే అనటం మావారు మానలేదు- నేను నవ్వేసి క్షమించి పారేస్తూ వుంటాను. ఒకే మామిడిపండుని భార్యాభర్తలు ఆరగించటం ఎలా ఆనే విషయాన్ని గురించి వచ్చేవారం చెబుతాను.